TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 288 | మంగళవారం జూన్ 24 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

## ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

### సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు
### 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

## చర్చలు, దౌత్యంతో ఉద్రిక్తత సడలించుకోండి

●పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారా ఉద్రిక్తతల్ని సడలించుకోవాలని పిలుపునిచ్చారు.



వివరాలు 2 లో..

## ఎన్డీఎస్‌ఏ నివేదికను భారాస నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నా

●కాళేశ్వరం అవినీతి నుంచి బయటపడేందుకు భారాస నేతలు అపసోపాలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

2 లో



## రైతుభరోసా సంబరాలు చేపట్టాలి

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు.



## బోనాలు స్పెషల్..

### ట్యాంక్‌బండ్ వద్ద 'బీసీ'ల ఎగ్జిబిషన్: పొన్నం ప్రభాకర్



●బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది.

2 లో

## 'సాయంత్రంలోగా చంపేస్తాం..' ఎంపీ రఘునందన్‌కు బెదిరింపు కాల్



హైదరాబాద్: భాజపా ఎంపీ రఘునందన్‌రావు కు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం: రాజాసింగ్



కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే భారాస నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని భాజపా ఎమ్మెల్యే రాజా సింగ్ మండిపడ్డారు.

2 లో

## 2018 ఎన్నికల నుంచే ఫోన్ ట్యాపింగ్.. సిట్‌కు లభ్యమైన ఆధారాలు



తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

2 లో

## కమిషన్లన్నీ మేడిగడ్డపైనే ఉంటాయి.. సుంకిశాలపై ఉండవు: హరీశ్‌రావు

●మేడిగడ్డకు ఒక నీతి.. సుంకిశాలకు ఇంకో నీతా అని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

2 లో



# సంపాదకీయం

## సుప్రీం న్యాయమూర్తుల సంచలన వ్యాఖ్యలు

కేంద్రం సుప్రీం కోర్టుతో ఎలా చెలగాటమాడుతున్నదో గత కొద్ది రోజులుగా అత్యున్నత న్యాయ వ్యవస్థకు సంబందించిన వివాదాలు, వ్యాఖ్యానాలు చూస్తే అర్థమవుతుంది. సాక్షాత్తూ భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్, నవంబరులో ఆయన వదవీ విరమణ అనంతరం బాధ్యతలు చేపట్టనున్న జస్టిన్ నూర్యకాంత్లు స్వయంగా మాట్లాడిన మాటలే ఇందుకు తార్కాణంగా వున్నాయి. జస్టిన్ చంద్రచూడ్ వదవీ విరమణానంతరం వరునగా వచ్చే సిజెఐ లు ఎవరూ ఆరు మాసాలకు మించి కొనసాగే అవకాశం లేదని అందరికీ తెలును. అంటే కీలకమైన రాజ్యాంగ నవాళ్లు, నియామకాలు, వ్యవస్థాగతమైన నిర్ణయాలు తేల్చకుండా పేరబెట్టేందుకూ, నచ్చనివి ఆలన్యం చేసేందుకు అవకాశం లభించినట్టుగా మోడీ ప్రభుత్వం భావిస్తున్నది. గవర్నర్లపై గతంలో దర్మానసం ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం లేవనెత్తడం ఇందుకో ఉదాహరణ మాత్రమే. వూర్తిగా రాజ్యాంగ నిబంధనల మేరకు ఇచ్చిన కీలకమైన తీర్పునే తిరగదోడేందుకు స్వయంగా రాష్ట్రపతిని రంగంలోకి దించడం అందుకోనమే. ఈ వ్యూహాలు ఎలా వున్నా ప్రాదమిక హక్కుల రక్షణకు మాత్రం కట్టుబడి వున్నానని సుప్రీం కోర్టు స్పష్టం చేస్తున్నది. కానీ రోజువారీ నిర్వహణకు సంబందించిన ఆలస్యాలు, ఆటంకాలు వెన్నాడుతుండటం ఆందోళన కలిగిస్తుంది.

### ముక్కలు చేస్తే ఎలా?

మే 26న బాధ్యతలు స్వీకరించిన వెంటనే జస్టిన్ గవాయ్ కేంద్ర ప్రభుత్వానికి ఒక వర్తమానం వంపించారు. కొలీజియం తొలి సమావేశానికి అధ్యక్షత వహించినవడే నమూలమైన మార్పులు ప్రతిపాదించారు. జడ్జిల నియామకాలకూ, బదిలీలకూ సంబంధించి చేసే సిఫార్సుల పై ఏక మొత్తంగా చర్య తీసుకోవాలితప్ప దశలవారీగా ముక్కలుముక్కలుగా నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన కోరారు. కొలీజియం వంపిన సిఫార్సులలో కొన్నింటిని విడదీని నిర్ణయాలు చేస్తే సీనియారిటీ దెబ్బతిని పోవడమేగాక దాని సాధికారత గురించే నందేహాలు ఏర్పడతాయన్నది ఆయన అభిప్రాయంగా చెబుతున్నారు. నిజెఐ గవాయ్ రాకముందటి కాలానికి సంబంధించిన కొన్ని సిఫార్సులే ఇప్పటికీ పెండింగులో వున్నాయని న్యాయవర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కొలీజియంలో సిజెఐ గాక న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్నాథ్, జె.కె.మహేశ్వరి, బి.వి. నాగరత్న సభ్యులుగా వున్నారు. బాధ్యతలు చేపట్టగానే తొలి చర్యగా జస్టిన్ గవాయ్ ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తుల పేర్లను సుప్రీం కోర్టుకు సిఫార్సు చేశారు. జస్టిన్ అంజారియా, విజయ్ బిష్ణోయ్, ఎ.ఎన్.చందూర్కర్ల పేర్లను వంపించారు. ఆ పేర్లన్నిటినీ కేంద్రం వెంటనే ఆమోదించడంతో సుప్రీం కోర్టు జడ్జిల వూర్తి సంఖ్య 34కు చేరుకున్నది.

సుప్రీంకోర్టు జడ్జిల నియామక సిఫార్సులతో పాటు హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులుగా అయిదుగురి పేర్లను వంవుతూ, మరో నలుగురు ప్రధాన న్యాయమూర్తులను అటూ ఇటూ బదలాయించేలా పేర్లు వంపించింది. 22 మందిని వారి వ్యక్తిగత అభ్యర్థనలను లేదా వ్యవస్థ అవసరాలను బట్టి బదిలీ చేసింది. ప్రత్యేకించి ఢిల్లీ హైకోర్టుకు ఆరుగురు జడ్జిలను ప్రతిపాదించింది. ఇందులో ఒకరు మాత్రం ఆమోదం తెల్పడంలో ఆలస్యం వల్ల వూర్తి కాలేదు. వాస్తవానికి నియామకాల ప్రక్రియలో అన్ని ప్రతిపాదనలూ ఒకేసారి ఆమోదించాలన్న నిబంధనేమీ లేదు. అయినా న్యాయవ్యవస్థ మాత్రం అందులోని చిక్కుల రీత్యా ముక్కలుముక్కల కింద చూడొద్దనే చెబుతున్నది.

2014లో అప్పటి సిజెఐ ఆర్. ఎం. లోడా ఈ విషయమై మాజీ న్యాయమంత్రి రవిశంకర్కు అభ్యంతరం తెలియజేశారు. మాజీ సొలిసిటర్ జనరల్ గోపాల్ నుబ్రమణ్యం పేరుసం వక్కన పెట్టడంపట్ల ఆయన అభ్యంతరం చెప్పగా నుబ్రమణ్యం తన నామినేషన్నే ఉపసంహ రించుకున్నారు. 2022లో జస్టిన్ సంజయ్ కిషన్ కౌల్ నాయకత్వంలోని దర్మానసం ఈ విధంగా ఇష్టమైన వారిని మాత్రమే కేంద్రం ఎంచుకునే వద్ధతి వనిలో విశ్వాసానికి విఘాతం కలిగిస్తుందని, తప్పు సంకేతాలు వంవుతుందనీ విమర్శించారు. అయితే 2023 డిసెంబర్లో ఆయన వదవీ విరమణ చేయడంతో ఆ విచారణ ముందుకు సాగడంలేదు.

### స్వతంత్రత, సమతుల్యత

న్యాయవ్యవస్థకు సంబంధించిన విషయాలపై నిర్ణయాలు తీసుకోవడానికిగాను జ్యుడిషియల్ కమీషన్ నియమించాలని చాలా కమిటీలు సిపార్సులు చేశాయి. అయితే దానికి బదులుగా మోడీ నర్కారు 2014లో జాతీయ న్యాయ నియామకాల కమిషన్ చట్టం (ఎన్జాక్) తీసుకొచ్చింది. నమూలమైన సంస్కరణల కోనంగాక కేవలం నచ్చిన వారిని నియమించుకునే అధికారం కోసం తెచ్చిన బిల్లు ఇది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను దెబ్బతిస్తున్నదనే కారణంగా దీన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం 2015లో కొట్టివేసింది. అప్పటి నుంచి ఒక నియామక నియమావళి రూపొందించుకోవాలని అంటున్నా అది వూర్తి కావడం లేదు.. న్యాయమూర్తులను న్యాయమూర్తులే నియమించుకోవడం తప్పనే వాదన చాలామంది తీసుకొస్తుంటారు గానీ ప్రభుత్వం లేదా కార్యనిర్వాహక వర్గం నియమించడం కూడా వాంచనీయం కాదనేది మరో కోణం. న్యాయ వ్యవస్థ తీరుపైన కొందరు న్యాయమూర్తులపై ఆరోవణల గురించి ఎప్పుడూ చర్చ లేవనెత్తి ప్రభుత్వానికి పెత్తనం ఇవ్వడమే దీనికి వరిష్కారమన్నట్టు మాట్లాడుతుంటారు. ఇటీవలి కాలంలోనైతే స్వయంగా ఉప రాష్ట్రపతి జగదీవ్ దనర్ న్యాయవ్యవస్థ కాదు, పార్లమెంటే నర్వోన్నతమున్న వాదన తీసుకొచ్చారు. న్యాయ వ్యవస్థ స్వచ్ఛతనూ స్వతంత్రతనూ కాపాడేవిధంగా ఏం చేయాలన్నదే ఇక్కడ నమస్య. కానీ బిజెపి, దాని మద్దతుదారుల ఆలోచన వేరు. ఏదో విదంగా న్యాయ వ్యవస్థపై

### పెత్తనం చేయాలన్నదే వారి అనలైన ఆలోచన..

సిజెఐ గవాయ్ ఈ విషయంలో నూటిగానే స్పందించారు. అంతకు ముందే సుప్రీం కోర్టులో జస్టిన్ అభయ్ ఎన్. ఓకా ధర్మాసనం స్పష్టత నిచ్చింది. ఏ వ్యవస్థ

అయినా రాజ్యాంగానికి లోబడి వని చేయవలసిందే గానీ ఎవరూ అతీతులు కాదన్నది. న్యాయ, పాలనా, శాసన వ్యవస్థలు మూడు స్తంభాలనీ, వరస్పర గౌరవంతో మెలగాలని తన స్వరాష్ట్రం మహారాష్ట్రలోనే నత్కార కార్యక్రమంలో ఆయన ప్రకటించారు. రాజ్యాంగం 142వ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టు గనక ఏదైనా విషయంలో వూర్తి న్యాయం కోసం ఒక చర్య తీసుకోవడం అవసరమని భావిస్తే ఆ మేరకు ఉత్తర్వునివ్వవచ్చునని ఆయన తేల్చిచెప్పారు. కానీ అదే

నమయంలో నవంబరులో వదవి చేపట్టబోయే జస్టిన్ సూర్యకాంత్ విభిన్నమైన వైఖరి ప్రకటించారు. కోర్టులు శాసన వ్యవస్థను దాటి ప్రవర్తించరాదనీ, ప్రజాభిప్రాయాలపై స్వారీ చేయరాదని విమర్శించారు. అందుకు బదులుగా కోర్టులు ప్రజాస్వామ్య నంబాషణా ప్రక్రియను వటిష్టం చేయాలనీ, శ్రుతిమించిన జోక్యంతో నమతుల్యతను దెబ్బతీయరాదని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా వివరీతంగా విస్తరించిన ప్రస్తుత కాలంలో ప్రతి తీర్పుపైన వెనువెంటనే అనేక రకాల స్పందనలు వస్తున్నాయనీ, అందరినీ సంతృప్తి పర్చడం సాద్యం కాదని వ్యాఖ్యానించారు. న్యాయవ్యవస్థ మితిమీరిన క్రియాశీలత టెర్రరిజంగా మారిపోకూడదని సిజెఐ గవాయ్ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజెఐల స్థాయిలోని ఇద్దరు కీలక న్యాయమూర్తులు ఇలా మాట్లాడటం యాదృచ్ఛికమేనా అనినందేహాలు వ్యక్తమైనాయి.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం: రాజాసింగ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే భారాస నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని భాజపా ఎమ్మెల్యే రాజా సింగ్ మండిపడ్డారు. బండి సంజయ్‌పై భారాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టేనని వ్యాఖ్యానించారు.

"కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం. ఈ ప్రాజెక్టుపై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలకే మేమూ కట్టుబడి ఉంటాం. భారాస నేతల వైఖరి చూస్తుంటే 'ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే' అన్నట్లుగా ఉంది. ప్రధాని మోదీ చెప్పినట్లు భారాస కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంది. ఇది వాస్తవం కాదా? రూ. 8వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో రూ. 1.20లక్షల కోట్లకు పెంచలేదా?ఆనాడు కేసీఆర్ స్వయం ప్రకటిత ఇంజినీరు అవతారం ఎత్తి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టారు. ఈనాడు ఆయన కుమారుడు ఎన్‌డీఎస్‌ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తిస్తున్నారు"అని రాజాసింగ్ విమర్శించారు.

## 2018 ఎన్నికల నుంచే ఫోన్ ట్యాపింగ్.. సిట్‌కు లభ్యమైన ఆధారాలు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరిన్ని కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. 2018 ఎన్నికల వేళ ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు సిట్ అధికారులకు తాజాగా ఆధారాలు లభించాయి. ప్రణీత్‌రావు నుంచి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావుకు ట్యాపింగ్ సమాచారం చేరేది. ప్రభాకర్ రావు ఆదేశాలతోనే టాస్క్‌ఫోర్స్ టీమ్ రంగంలోకి దిగింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారానే ప్యారడైజ్ వద్ద భవ్య ఆనంద్‌ప్రసాద్‌కు చెందిన రూ. 70లక్షల డబ్బును టాస్క్‌ఫోర్స్ అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. దుబ్బాక ఉప ఎన్నికల సమయంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఎన్నికల్లో పోటీ చేసిన రఘునందన్‌రావు బంధువులకు చెందిన రూ. కోటి కూడా ఫోన్ ట్యాపింగ్‌తో వచ్చిన సమాచారం మేరకే సీజ్ చేశారని తెలుస్తోంది. బేగంపేట పరిధిలో రాధాకిషన్‌రావు, ఆయన బృందం రూ. కోటి సీజ్ చేసింది. మునుగోడు ఉప ఎన్నికల సమయంలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సమాచారం. నల్గొండ కాంగ్రెస్ నేతల అనుచరుల నుంచి రూ.3.50 కోట్లు స్వాధీనం చేసుకున్నారు.

## కమిషన్లన్నీ మేడిగడ్డపైనే ఉంటాయి.. సుంకిశాలపై ఉండవు: హరీశ్‌రావు

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: మేడిగడ్డకు ఒక నీతి.. సుంకిశాలకు ఇంకో నీతా అని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మేడగడ్డకు చిన్న మరమ్మతులు చేసి గోదావరి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశమున్నా చేయట్లేదన్నారు. భారాసను బద్నాం చేయాలనే సింగిల్ పాయింట్ అజెండాతో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సుంకిశాల విషయంలో మాత్రం కాంగ్రెస్ లోపాలు ఎక్కడ బయటపడతాయోనని గుట్టు చప్పుడు కాకుండా మరమ్మతులు మొదలుపెట్టిందని తెలిపారు.

"సుంకిశాల మీద నిపుణుల కమిటీ, విజిలెన్స్ కమిషన్, జ్యుడీషియల్ కమిషన్ విచారణ, ఎన్డీఎస్ఏ నివేదికలు ఉండవు. ఇవేవీ లేకుండానే మరమ్మతులు చేయిస్తున్నారు. అదే మేడిగడ్డలో రెండు పియర్స్ కుంగితే అన్ని కమిషన్ల విచారణలు ఉంటాయి. ఎన్డీఎస్ఏ, నిపుణుల కమిటీ, విశ్రాంత ఇంజినీర్లు, ఇంకా వివిధ సంస్థలు ఆ పియర్స్‌కు మరమ్మతులు చేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థించినా.. నిర్మాణ కంపెనీ సిద్ధమని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. కేవలం రాజకీయ స్వార్థంతో తెలంగాణ ప్రయోజనాలను కూడా పక్కకు పెట్టడం కాంగ్రెస్ మార్కు 'ప్రజా వ్యతిరేక-ప్రతిపక్ష వేధింపు'పాలనకు నిదర్శనం"అని హరీశ్‌రావు అన్నారు.

## ఎన్డీఎస్ఏ నివేదికను భారాస నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నా

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం అవినీతి నుంచి బయటపడేందుకు భారాస నేతలు అపసోపాలు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భారాస అవినీతిపై ఆయన మీడియాతో మాట్లాడారు. భారాస నేతలారా.. కాళేశ్వరం ఎంత డొల్ల ప్రాజెక్టో ఎన్డీఎస్ఏ నివేదిక చదివి తెలుసుకోవాలన్నారు. ఐఐటీలో చదువుకున్న అత్యుతన్న వేధావులు, నిపుణుల బృందం కాళేశ్వరం సందర్శించి లోపాలను ఎత్తిచూపిందన్నారు.

"కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, నాణ్యతా లోపాలు, మొరాయించిన మోటార్లు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎన్డీఎస్ఏ స్పష్టంగా వెల్లడించింది. అయినా ఎన్డీఎస్ఏ నివేదికను భారాస నేతలు తప్పుపట్టడాన్ని ఖండిస్తున్నా. పీసీ ఘోష్ కమిషన్ విచారణ సందర్భంగా భారాస నేతలు కారుకూతలు కూశారు. భారాస నేతల అవినీతిని భాజపా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరగాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు మర్చిపోయారా? అసెంబ్లీ లోపల, బయట కూడా సీఎం, మంత్రులు కాళేశ్వరం అవినీతిపై మాట్లాడారు కదా?పీసీ ఘోష్ కమిషన్ విచారణను నీరుగార్చేందుకు కుట్ర జరుగుతోంది. భారాస చేసిన తప్పులకు శిక్షణ అనుభవించక తప్పదు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా"అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు.

## చర్చలు, దౌత్యంతో ఉద్రిక్తత సడలించుకోండి

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారా ఉద్రిక్తతల్ని సడలించుకోవాలని పిలుపునిచ్చారు. ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడుల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ ఆదివారం మోదీతో ఫోన్లో మాట్లాడారు. ప్రస్తుత దాడులను ఆపేయాలని, శత్రుత్వాన్ని తగ్గించుకోవాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. ప్రాంతీయంగా వీలైనంత త్వరగా శాంతి, సుస్థిరతలను పునరుద్ధరించాలంటే చర్చలే మార్గమని గట్టిగా చెప్పారు. ప్రస్తుత పరిస్థితిపై ఇరువురూ సమగ్రంగా చర్చించుకున్నామని సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించారు. శాంతి, మానవత్వాల వైపే భారత్ ఉంటుందని చెప్పారు. భారతీయుల్ని ఇరాన్ నుంచి క్షేమంగా తీసుకురావడంలో పెజెష్కియాన్ అందిస్తున్న నిరంతర సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వాణిజ్యం, ఆర్థిక సహకారం, శాస్త్ర-సాంకేతిక రంగాలు, ప్రజల మధ్య సంబంధాల విషయంలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకునేలా పనిచేసేందుకు కట్టుబాటును ఇరువురు నేతలు పునరుద్ఘాటించారు. తరచూ ఒకరితో ఒకరు మాట్లాడుకోవాలని నిర్ణయించుకున్నారు.

## బోనాలు స్పెషల్.. ట్యాంక్‌బండ్ వద్ద 'బీసీ'ల ఎగ్జిబిషన్: పొన్నం ప్రభాకర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

# 201 కి.మీ మేర ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం

హైదరాబాద్: చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. రేపటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

"వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం. గోదావరి



జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం" అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది.

కేబినెట్ భేటీలో తీసుకున్న పలు నిర్ణయాలు..

రేపు సాయంత్రం 4 గంటలకు రైతునేస్తం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం

అన్ని కలెక్టరేట్లలో డిసెంబరు 9 నాటికి తెలంగాణ విగ్రహాలు ఏర్పాటు చేయడం

బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు చట్టం, న్యాయపరంగా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్ణయం

విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపై రెండు రాష్ట్రాల అధికారుల కమిటీల సమావేశం నిర్వహించాలని నిర్ణయం

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి వివరాలను ఈనెల 30 లోగా కమిషన్‌కు అందివ్వాలని కేబినెట్ నిర్ణయం

తెలంగాణ స్పోర్ట్స్ పాలసీకి ఆమోదం

తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెంట్ రూపొందించేందుకు ఆమోదం

డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ ఆవిష్కరించాలని నిర్ణయం

సంగారెడ్డి జిల్లాలోని రెండు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటుకు ఆమోదం

ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్‌గ్రేడ్‌కు మంత్రివర్గం ఆమోదం

# నగరంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సుదీర్ఘ సమీక్ష

### ఒక్కో డివిజన్ వారీగా వివరాలు ఆరా తీసిన కలెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23**
జిల్లా కేంద్రమైన నిజామాబాద్ నగరంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం పురోగతిపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సుదీర్ఘ సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం మున్సిపల్ అధికారులతో సమావేశమై ఒక్కో డివిజన్ వారీగా వార్డు ఆఫీసర్లకు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎంత మందిని అర్హులుగా గుర్తించారు, ఎన్ని కుటుంబాలకు మంజూరీ పత్రాలు ఇచ్చారు, ఎంత మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు, ప్రస్తుతం అవి ఏ దశలో ఉన్నాయి తదితర వివరాలను డివిజన్ వారీగా ఆరా తీశారు. తిరస్కరించిన దరఖాస్తులను ఏ కారణాల వల్ల రిజెక్షన్ జాబితాలో చేర్చారు అని ప్రశ్నించారు. చిన్నచిన్న కారణాలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు చొరవ చూపుతూ ఇందిరమ్మ ఇళ్ల లక్ష్య సాధనకు కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. అర్హత కలిగి ఇంటి నిర్మాణానికి ముందుకు వచ్చే ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత వార్డు అధికారులదేనని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో నిజామాబాద్ కార్పొరేషన్ ను ముందంజలో నిలుపుదామని అన్నారు. వారం రోజుల అనంతరం తాను మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, ఒక్కో డివిజన్ వారీగా సాధించిన ప్రగతి వివరాలతో నివేదిక అందించాలని సూచించారు. జిల్లా అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిస్తామని, నివేదికలో



పొందుపర్చిన వివరాలు తప్పుగా ఉన్నాయని వెల్లడైతే సంబంధిత వార్డు అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాస్తవ నివేదికలు అందించాలని సూచించారు. ఇంటి స్థలం ఉండి, అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. మంజూరీలు తెలుపబడిన వారు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా పర్యవేక్షణ జరపాలని, ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి :-

కాగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మున్సిపల్ అధికారులు, వార్డు ఆఫీసర్లను ఆదేశించారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, అతిసారం, విషజ్వరాలు వంటి వ్యాధులు సోకకుండా విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని అన్నారు.

అన్ని డివిజన్లలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ,



రక్షిత మంచినీటి సరఫరా జరిగేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. వ్యాధుల వ్యాప్తికి కారణమయ్యే ఈగలు, దోమలు, బొద్దింకలు, పురుగుల నివారణ కోసం అందుబాటులో ఉన్న అన్ని ఆధునిక పద్ధతులను అవలంభించాలని అన్నారు. నివాస ప్రాంతం వారీగా శానిటేషన్ పనులను అనునిత్యం పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి పైప్ లైన్ లకు ఎక్కడైనా లీకేజీలు ఏర్పడితే వెంటనే వాటికి మరమ్మతులు చేయించాలని, ప్రతి ట్యాంకును శుభ్రం చేయిస్తూ క్లోరినేషన్ జరిగేలా చూడాలన్నారు. ఎక్కడ కూడా మురుగు నీరు, వర్షపు జలాలు నిలువ ఉండకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్, ఆయిల్ బాల్స్ తదితర చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అన్నారు. వ్యాధులు ప్రబలకుండా సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖర్జీ బలిదాన్ దివస్ చిత్రపటానికి నివాళులు



**గొల్లపెల్లి (మన వెలుగు)జూన్ 23 :**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చెవుల మధ్య శేఖర్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్ సింహాచలం సత్యం ముసలి కొమురయ్య మండల ఉపాధ్యక్షులు. కట్ట క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్ దూస ప్రశాంత్ ముత్యాల స్వామి
మండల కార్యదర్శిలు. సిద్దుల రాజేష్, మండల కోశాధికారి. భీమ జలపతి పట్టణ అధ్యక్షులు. సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు. గుంటుకుల జగదీష్ యువ మోర్చా అధ్యక్షులు. మారం గణేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు. వనపర్తి రాజేందర్ మండల ఐటీసీలు కన్వీనర్. ఎదలాపురం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# టియుసిఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం

### - రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులుగా కే.సూర్యం, ఎస్ .ఎల్. పద్మ ఏకగ్రీవ ఎన్నిక

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి ఎన్.ఆర్ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. నూతన కమిటీని టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ పరిచయం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కే.సూర్యం, ఎస్.ఎల్ పద్మ లు మాట్లాడుతూ టీయూసీఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు నిజామాబాదులో జూన్ 21, 22 తేదీలలో విజయవంతమయ్యాయన్నారు మహాసభల జయప్రదం కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు, ముఖ్యంగా వివిధ రంగాల కార్మికులకు రాష్ట్ర కమిటీగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ మహాసభలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. టీయూసీఐ రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా కే.సూర్యం, రాష్ట్రం కార్యదర్శిగా ఎస్.ఎల్ పద్మ ఉపాధ్యక్షులుగా ఎం.నరేందర్, ఎం.హన్మేష్, జీ.రామయ్య, కే.రాజన్న, సీ.వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎం.వెంకన్న, ముత్తన్న, వి.ప్రవీణ్, అరుణ్ కుమార్, యాకుబ్ షావలి, కోశాధికారిగా కిరణ్ లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా 26 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎదురవుతున్న, ఎదుర్కొంటున్న సమస్యల పైన తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. తీర్మానాలు:-1.ఇజ్రాయిల్ , అమెరికాలు సంయుక్తంగా ఇరాన్ పై చేస్తున్న దాడిని ఆపాలి. అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ, దురహంకారంతో బాంబర్లతో దాడి చేయడం దుర్మార్గమైనదనీ, టియుసిఐ ప్రథమ మహాసభ తీవ్రంగా ఖండించింది. దాడులను తక్షణమే ఆపాలని, యుద్ధం వల్ల కార్మికులు, ప్రజలు నష్టపోతారు. అమెరికా సామ్రాజ్య ఆధిపత్యంతో మానవహననానికి, దురాక్రమనకు పాల్పడడాన్ని మహాసభ ఖండించింది. 2.మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చడాన్ని, కార్మికుల కనీస ప్రయోజనాలు కల్పించే చట్టాలను రద్దు చేయడానికి తీవ్రంగా నిరసించింది. లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, పని గంటల పెంపును నిలిపివేయాలని మహాసభ డిమాండ్ చేసింది. 3.తెలంగాణ రాష్ట్రంలోని కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, కనీస పి.ఎఫ్. పెన్షన్ ను 9వేలు




చెల్లించాలని డిమాండ్ చేసింది .4.భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ క్లెయిమ్ లను వెంటనే విడుదల చేయాలని, ప్రమాదంతో, అనారోగ్యంతో మరణించే కార్మికులకు చేసే చెల్లింపులను ప్రైవేట్, టాటా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. 5. కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, యూనివర్సిటీ ల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనం 26వేలు చెల్లించాలని, పీఆర్సి నివేదిక ప్రకారం మినిమం స్కేల్ నిర్ణయించాలని, మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, పని భారాన్ని తగ్గించాలని, రెగ్యులరైజ్ చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. 6.కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ , ఫిక్స్, టర్మ్ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేయాలని, వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసింది. హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతన బకాయిలు చెల్లించాలని, వేధింపులను మానుకోవాలని డిమాండ్ చేసింది. 7.మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీతాలు సకాలంలో చెల్లించాలని, వేతన బకాయిలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసింది. 8.హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, రైస్ మిల్లులో రా రైస్ ని 100% ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేసింది. 9.బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి ఇవ్వాలి. ప్రభుత్వ కనీస వేతనాల జీవోను పెంచి తక్షణమే అమలు చేయాలి. 10.9జూలై 2025న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం తిప్పికొట్టాలని కోరారు. 11.ఆటో, మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12వేలు అందిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 12.సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. 13.మధ్యాహ్న




భోజన పథక కార్మికులకు అలవెన్స్ పదివేల రూపాయలు చెల్లిస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. దానిని వెంటనే అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది 14.ఐటీ రంగ పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు కార్మిక చట్టాలను అమలు చేయాలని, 10 నుంచి 12 గంటలు పని చేయించే విధానాన్ని మానుకోవాలని, పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. 15.ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం, ఆదివాసీల హననానికి పాల్పడుతున్న స్థితిని తక్షణమే నిలిపివేయాలని, అంబానీ ఆదానీలకు ఖనిజ సంపదలను అప్పగించే చర్యలను మానుకోవాలని మహాసభ డిమాండ్ చేసింది. మావోయిస్టు పార్టీని అంతం చేస్తానని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడానికి తీవ్రంగా తప్పు పట్టింది. ఈ సందర్భంగా మహాసభ భవిష్యత్ కార్యక్రమాన్ని చర్చించి ప్రకటించింది .జూలై 9 న కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సంస్థ నుండి అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చింది.జూలై 31వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పైన, కనీస వేతనం 26వేలు చెల్లించాలని, కనీస పెన్షన్ 9వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, సకాలంలో వేతనాలు చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాన్ని అమలు చేయాలని, తదితర డిమాండ్లపై జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించా లని పిలుపునిచ్చింది. ఈ ప్రెస్ మీట్ లో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నరేందర్, సహాయ కార్యదర్శు లు , ఎం.ముత్తెన్న, ఎం.వెంకన్న జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజేశ్వర్, మల్లేష్, జిల్లా నాయకులు కిరణ్, రవి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ కోటిరెడ్డి మీడియా సమావేశం






**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 23 :**
నిన్న సాయంత్రం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధి ఓ ఆర్ ఆర్ పైన కారులో గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న మేడ్చల్ ఎస్ ఓ టీ పోలిసులు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం నుండి హర్యానా కు తరలిస్తుండగా మార్గమధ్యంలో హైదారాబాద్ ఓ ఆర్ ఆర్ exit.5 వద్ద తనిఖీల్లో భాగంగా నిందితుడిని పట్టుకున్న పోలిసులు.అతని వద్ద నుండి 50లక్షల విలువ గల 120 కేజీల గంజాయి,ఒక కారు పట్టివేత. మొత్తం ఐదుగురు సభ్యుల ముఠాలో ప్రస్తుతం 4గురు ప్రధాన నిందితులు పరారీలో ఉన్నట్లు ఉన్నారు.అదె దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో మర్డర్ కేసులో జీవిత ఖైదు అనుభవిస్తు పెరోల్ (సత్ప్రవర్తన) పైన బైట తిరుగుతున్న గొండ్ల రాములు (42)అనే వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు.ఒక నెల రోజుల పాటు పెరోల్(సత్ప్రవర్తన)పైన బైటకి వచ్చి, వాహన చోరీలకు పల్పడుతుండగా పట్టుకున్న దుండిగల్ పోలీసులు.అతని వద్ద దొంగిలించబడిన ఒక ట్రాక్టర్,ఒక ద్వి చక్ర వాహనం స్వాధీన పరుచుకుని రిమాండ్ కు తరలించినట్లు దుండిగల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి..

## జగ్గాసాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అవకతవకలు

**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 23 :**
మెట్పల్లిలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఫిషరీస్ స్టేట్ కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్ మాట్లాడుతూ మెట్పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ లో అవకతవకలకు పాల్పడుతున్న సిబ్బంది అలాగే డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఈరోజు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగింది, డాక్టర్లు డ్యూటీకి రాకుండా వారి ష్టా నుసారంగా



ప్రవర్తిస్తూ వారు ఎప్పుడు వస్తే అప్పుడు హాజరు వేసుకుంటున్నారని , సరేనా డ్యూటీలు చేయడం లేదని అలానే పిహెచ్సి కీ వచ్చిన ల్యాబ్ కిట్స్ ను మెట్పల్లి లో నీ ప్రైవేట్ ల్యాబ్ కీ తీసుకెళ్తున్నారని, పిహెచ్సి లో అవసరం అయినా టెస్ట్ లు చేయకుండా కిట్స్ ను అక్రమంగా బయట అమ్ముకుంటున్నారు. పిహెచ్సి కి ఇచ్చిన హెచ్.డి.ఎఫ్.సి 2023-24 నిధులను, కంటి వెలుగు %శీజూవతీఖ్వతీఅం% కు ఇవ్వవలసిన నిధులను మండలంలోని అన్నిసబ్ సెంటర్ గల గ్రామ పంచాయితిలకు శానిటేషన్ ఫండ్స్ 2022-24 నిధులను, అన్ టైడ్ ఫండ్స్, గ్రామ ఆరోగ్య కేంద్రం (సబ్ సెంటర్) 2022-24 నిధులను, హెచ్.డి.ఎస్ ఫండ్స్ - 2025 నిధులు మొత్తం అవకతవకలకు జరిగాయని. వీటి పై పూర్తి విచారణ చేసి బాధ్యుల పైన చట్ట పరమైన మరియు శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుచున్నాను, అలాగే జగ్గాసాగర్ ప్రభుత్వ హాస్పిటల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని అదేవిధంగా హాస్పిటల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పత్రిక ముఖంగా ఉన్నత అధికారులను కోరడం జరుగుతుంది.

## మాదకద్రవ్యాలపై అవగాహన

**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 23 :**




జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామం జెడ్పిహెచ్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్.ఇట్టి అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి గొల్లపల్లి ఎస్సై మాట్లాడుతూ.ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్సై సూచించారు.ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.
ఇట్టి కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్,పోలీస్ కానిస్టేబులు లక్ష్మణ్, శ్రీనివాస్ జెడ్పిహెచ్ చిల్వకోడూర్ హెడ్మాస్టర్ లక్ష్మీబాయి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

### - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఓకి వినతి




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23 :**
జిల్లా కేంద్రంలో కార్పొరేట్ ప్రభుత్వ అనుమతులను తుంగలో తొక్కి, జీవో నెంబర్ 1,10,92,42 లను ఉల్లంఘించి ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీసు బోర్డులో పెట్టకుండా, నియమ నిబంధనలు ఉల్లంఘించి నడుస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రఘురాం, జిల్లా నాయకులు కుషాల్, నవిన్, సంజయ్, టోకు, సంతోష్, రమేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# చమురు బావుల పై ఆధిపత్యం కోసమే ఇరాన్ పై దాడులు

**- కంతి హరికుమార్**

**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 23 :**
ఇరాన్ దేశంలో లో ఎలాంటి అణుబాంబులు లేనట్లు అంతర్జాతీయ దర్యాప్తు సంస్థలు నిర్ధారించినా ఇజ్రాయిల్, అమెరికా ,ఇరాన్ పై ఏకపక్ష దాడులకు పాల్పడడం అక్కడి చమురు బావులపై ఆధిపత్యం చెలాయించ డానికేనని టిపిసిసి ఫిషరీస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కంతి హరికుమార్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోమవారం మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. 82 సంవత్సరాల వయసులో వృద్ధాప్య ఇబ్బందులనెదుర్కొంటున్న ఇరాన్ అధ్యక్షుడు ఆయాతుల్లా ఖమేని కి యుద్ధం పై ఆసక్తి లేదని, గత రెండు సంవత్సరాలుగా యుద్ధానికి కాలు దువ్వుతున్న ఇజ్రాయిల్.. అంతర్జాతీయ దౌత్య సూత్రాలను ఉల్లంఘించి ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఇరాన్ పై ముందస్తు దాడులకు పాల్పడ్డదని అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడులతో పశ్చిమాసియాలో తీవ్ర మానవ హననం జరుగుతోందని, దీనిపై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా, అమెరికాలో



సైతం అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇరాన్ గగనతలం మూసి ఉన్న ప్రస్తుత క్లిష్ట పరిస్థితులలో.. ఇరాన్ అధ్యక్షుడు ఆయాతుల్లా ఖమేని భారతీయులను స్వదేశానికి పంపడానికి ద్వారాలు తెరిచారని, తెలంగాణ వాసులు సైతం సురక్షితంగా ఇల్లు చేరారని, దీన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గమనించాలని కోరారు. కాందహార్ ఎయిర్ ఇండియా హైజాక్ ఘటనపై అప్పటి బిజెపి ప్రభుత్వం దౌత్య, చాణక్య నీతి ప్రదర్శించి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిందని, ప్రస్తుత బీజేపీ పాలనలోని కేంద్ర ప్రభుత్వం ఇరుదేశాల మధ్య తటస్థ వైఖరి కొనసాగించడం దౌత్య నీతికి విరుద్ధమని విమర్శించారు. భారత్ కు ఇజ్రాయిల్ మిత్ర దేశమైనా, ఇటు ఇరాన్ తోను వర్తక, వాణిజ్య, పెట్రోల్, ఎగుమతుల రంగంలో చిరకాల సత్సంబంధాలున్నా యన్నారు. అహింస, శాంతి, సహనము, దయాగుణం అనే పునాదుల మీద నిర్మింపబడ్డ ప్రాచీన భారతదేశానికి ప్రపంచ దేశాల ముందు ప్రత్యేక స్థానం ఉందని, ఈ తరుణంలో ఇరుదేశాల మధ్య దౌత్య నీతితో, శాంతి నెలకొల్పి భారతదేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసే సువర్ణ అవకాశం కేంద్ర ప్రభుత్వ పై ఉందని అన్నారు.

## జిల్లా పాలనాధికారిని కలిసిన ట్రైనీ కలెక్టర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23 :**
నిజామాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ గా విచ్చేసిన 2024 బ్యాచ్ ఐ.ఏ.ఎస్ అధికారిణి కరోలిన్ చింగ్తియాన్ మావీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. గత ఏప్రిల్ నెలలోనే ట్రైనీ కలెక్టర్ గా నిజామాబాద్ జిల్లాకు కేటాయించబడిన కరోలిన్ చింగ్తియాన్ మావీ, నెలన్నర పాటు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం జిల్లాకు తిరిగి వచ్చిన సందర్భంగా ఇటీవలే నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.

## 2,68,056 మంది రైతుల ఖాతాలలో రూ. 310.43 కోట్ల రైతు భరోసా నిధులు జమ

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23 :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద సోమవారం వరకు జిల్లాలోని 2,68,056 మంది రైతుల ఖాతాలలో రూ. 310.43 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వానాకాలం - 2025



సీజన్ కు సంబందించి పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం జిల్లాలో మొత్తం 2,98,510 మంది రైతులకు రూ. 326.07 కోట్ల నిధులను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. ఈ నెల 16వ తేదీన రెండు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని 1,681,66 మంది రైతుల ఖాతాలలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున రూ. 95.66 కోట్ల పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. 17వ తేదీన మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 44,006 మంది రైతుల ఖాతాలలో రూ. 65.06 కోట్ల నిధులు,18, 19వ తేదీలలో ఐదెకరాల లోపు సాగు భూమి కలిగిన 26,075 మంది రైతుల ఖాతాలలో రూ. 53.84 కోట్ల నిధులు జమ చేసిందని వివరించారు. 20వ తేదీన 16958 మంది రైతుల ఖాతాలలో రూ. 45.25 కోట్ల నిధులు, 21వ తేదీన 8208 మంది రైతుల ఖాతాలలో రూ.27.97 కోట్ల నిధులు జమ అయ్యాయని అన్నారు. అదేవిధంగా 22, 23వ తేదీలలో 4643 మంది రైతుల ఖాతాలలో రూ. 22.65 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. మొత్తంగా సోమవారం నాటికి జిల్లాలోని 2,68,056 మంది రైతుల ఖాతాలలో రూ. 310.43 కోట్ల నిధులు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు.

## పాఠశాలలో చేతబడుల కలకలం

**- ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా గ్రామస్తులు**

**- పోకిరిల పనేనా అనే కోణంలో దర్యాప్తు...?**

**గొల్లపెల్లి (మన వెలుగు) జూన్ 23 :**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగాధముని పల్లి ప్రభుత్వ పాఠశాలలో చేతబడులు చేసారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిని అనుకోని ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.



పసుపు, కుంకుమలతో ముగ్గు వేసి రక్తపు మరకలు సైతం ఉండటంలో ఒక్కసారిగా గ్రామస్తులు కంగుతిన్నారు. గతంలో సైతం పాఠశాలలో కిటికీలు లేకపోవడంతో తరచుగా పోకిరిలు అడ్డా వేస్తూ అసంగిక కార్యకలాపాలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కవైపు మూఢ నమ్మకలపై అవగాహనా కల్పించే పాఠశాలలోనే ఇలాంటి ఘటనలు జరగడం పట్ల గ్రామస్తులలో భయం నెలకొందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## బడి బస్సులు భద్రమేనా...?



**పినపాక (మన వెలుగు) జూన్ 23 :**
పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా వందకు పైగా ప్రైవేట్ స్కూల్స్ కు విద్యార్థులు తరలించడానికి బస్సులు నడుపుతున్నారు స్కూల్స్ యాజమాన్యాలు బడి ప్రారంభమైన నేపథ్యంలో ఎన్నో ఏళ్ల తరబడి స్కూల్ బస్సులు ఎక్కువగా ప్రమాదానికి గురవుతున్నప్పటికీ, రవాణా శాఖ బస్సుల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదా ప్రైవేట్ పాఠశాలలు ఫీజుల మీద శ్రద్ధతో బడి పిల్లల భద్రతను గాలికి వదిలేస్తున్నాయి.కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసే విద్య, రవాణా శాఖ అధికారులు మామూళ్లతో సర్దుకు పోతున్నారు అనే విమర్శలు ఆ శాఖపై లేకపోలేదు ఈ నేపథ్యంలో బడి పిల్లల భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో, ఈసారైనా స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌ని అధికారులు ఎంత మాత్రం తనిఖీ చేశారన్న ప్రశ్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో నెలకొని ఉంది.ఐదు బస్సులు ఉన్న స్కూల్ మేనేజ్మెంట్, రెండింటిని ఫిట్‌నెస్ టెస్టు చేసి మూడిటిని గాలికి వదిలేసి విద్యార్థులతో చెలగాటమాడుతున్నారు అని విమర్శలు వున్నాయి.

ఇంకా కొన్ని యాజమాన్యాలైతే రవాణా శాఖవైపే వెళ్లడం లేదు.స్కూల్ బస్సుల విషయానికి వస్తే ప్రతి ఏడాది తప్పనిసరిగా ఫిట్‌నెస్ చేయించాలి. 15 సంవత్సరాలు దాటిన బస్సును పిల్లల కోసం అసలు ఉపయోగించకూడదు. 60 సంవత్సరాలు దాటిన డ్రైవర్‌ని నియమించుకోకూడదు. బస్సులో క్లీనర్ అటెండర్ తప్పకుండా ఉండాలి. డ్రైవర్ కంటిచూపు, గుండె జబ్బు, షుగర్ లెవెల్, రెగ్యులర్‌గా స్కూల్ మేనేజ్‌మెంట్‌లు తనిఖీ చేసి రిపోర్టు దగ్గర పెట్టుకోవాలి. స్కూల్ బస్సుకు పసుపు పెయింట్ వేయించి ముందు భాగంలో, తెలుపు వెనుక భాగంలో రెడ్ రేడియం స్టిక్కర్లు వేయించాలి. స్కూల్ పేరు, ఫోన్ నెంబర్లు సూచించేలా బొమ్మలు అతికించాలి. ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఫైర్ యాక్సిడెంట్ నివారించే ఎగ్జాస్టర్‌ను తప్పక బస్సులో పెట్టాలి. విద్యార్థులంతా డ్రైవర్‌కు కనిపించేలా ప్రత్యేక విజన్ మిర్రర్ ఏర్పాటు చేయాలి. కిటికీల నుంచి తల బయటకు రాకుండా రాడ్లు బిగించాలి. వాహనం టైర్ల నాణ్యతను రెగ్యులర్‌గా గమనించాలి. గంటకు 40 కిలోమీటర్ల స్పీడ్‌తో మాత్రమే బండి నడపాలి. సీట్ల సంఖ్యకు సమానంగా మాత్రమే స్టూడెంట్స్‌ను అనుమతించాలి. ఇన్ని రూల్స్ ఉన్నా మేనేజ్‌మెంట్లు అడ్డదారులు వెతుక్కుంటూ ఆర్టీవో, విద్యాశాఖ అధికారులను బురిడీ కొట్టిస్తున్నారు. అధికారులు సైతం చూసీచూడనట్టు వదిలివేస్తూ, ఏదైనా జరగరాని ఘటన జరిగితే తప్ప స్పందించడం లేదు.

అధికారులు జర పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టండి.

## విశ్వ గురువైన భారత్ విశ్వదాసుడు కాకూడదంటే...!

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23 :**
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని వైదిక ధ్యానయోగ కేంద్రం ఆశ్రమంలో తలపెట్టిన సామవేద పారాయణ యజ్ఞంలో భాగంగా సోమవారం 9వ రోజు యజ్ఞాన్ని వైదిక శాస్త్ర ప్రకారం ఉదయం పూట నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ వ్యవస్థాపకులు, వైదిక పండితులు, వైదిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య శ్రీశ్రీశ్రీ శ్రీధరానంద భారతీ స్వామి ఆధ్యాత్మిక ప్రవచనం



చేశారు. తమ ఆధ్యాత్మిక ప్రసంగంలో విశ్వ గురువైన భారత్ విశ్వదాసుడు కాకూడదంటే మన వైదిక పరంపరను తీవ్రంగా కొనసాగించాలి. అందులో ప్రధానంగా యజ్ఞం, వేదాధ్యయనం, షోడశ సంస్కారాలు, పంచ మహా యజ్ఞాలు, యోగ, ప్రాణాయామం, ఓంకార ధ్యానం, గాయత్రీ జపం, గోపాలనం మొదలైనవి ఉన్నాయి అని పేర్కొన్నారు. కానీ హిందువులు తాము సనాతనులం అని మరచి పై పరంపరను వదిలి దొంగ బాబాలు, మూఢనమ్మకాలు, చిత్రవిచిత్రమైన పూజలు, జంతు బలులు, దుర్వ్య సనాల వెంట పరుగులు తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే కుటుంబ శాంతి, మనశ్శాంతి కోల్పోయి ఇతర మతస్తుల మాయాజాలంలో పడి స్వధర్మానికి దూరమైపోతున్నారని అన్నారు.అందుకే హిందువులందరికీ మేలుకొలుపుగా ఈ సామవేద పారాయణ యజ్ఞాన్ని కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేద పునీతానంద భారతీ స్వామి, శివతేజ, కంకణాల రాజేశ్వర్, మందం లక్ష్మీ భూమేశ్వర్, కనికరం మధు దంపతులు, ఈశ్వర సాయి దంపతులు, నర్సారెడ్డి దంపతులు, కొమ్ముల గంగారెడ్డి దంపతులు, ఆశ్రమ సేవకురాలు లక్ష్మి, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురి హిల్స్ కాలనీని సందర్శించిన కలెక్టర్





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23 :**

జిల్లా కేంద్రంలోని ధర్మపురి హిల్స్ కాలనీని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సోమవారం సందర్శించారు. గతంలో అసైన్మెంట్ భూములను పంపిణీ చేసిన లబ్దిదారుల జాబితాను పరిశీలించారు. ప్రభుత్వం అందించిన నివేశన స్థలాలలో లబ్దిదారులే నివాసం ఉంటున్నారా అని క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. లబ్దిదారులుగా కొనసాగుతున్న వారి పట్టా సర్టిఫికెట్లను తెప్పించుకుని, అవి అధికారికంగా జారీ చేసినవేనా లేక నకిలీవా అని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ధర్మపురి హిల్స్ కాలనీలో ఎన్ని కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ళ కోసం దరఖాస్తులు చేసుకున్నాయి, ఎంత మందికి ఇప్పటివరకు ఇళ్ళ మంజూరీలు లభించాయని వార్డు ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేకుల షెడ్లు, తాత్కాలిక గృహాలలో నివాసాలు ఉంటున్న వారిలో అర్హత కలిగిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే ఆమోదం తెలుపబడిన 26 మంది లబ్దిదారులు వెంటనే ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభించేలా చూడాలన్నారు. అటవీ హద్దుల సమస్య కారణంగా కొంతమంది నిర్మాణాలను చేపట్టలేకపోతున్నారని మాజీ కార్పొరేటర్ హారూన్ కలెక్టర్ దృష్టికి తేగా, అటవీ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇళ్ళ నిర్మాణాల విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తెస్తే, వాటిని పరిష్కరిస్తామని అన్నారు. లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని, ప్రభుత్వం తరపు నుండి అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ సౌత్ తహసిల్దార్ బాలరాజు, నార్త్ తహసిల్దార్ విజయ్ కాంత్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు డ్రగ్స్ పైన అవగాహన

**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 23 :**
మెట్ పల్లి సీఐ వి అనిల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు, యువత మత్తుకి అలవాటు పడి విలువైన భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉన్నత చదువులు




చదివి సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు పొందాలని, చెడు అలవాట్లకి మరియు చెడు అలవాట్లు ఉన్న స్నేహితులకి దగ్గర అవ్వకుండా విద్యార్థులందరూ ఇప్పటినుండే మంచి క్రమశిక్షణతో చదువుతూ భవిష్యత్తులో తమకంటూ ఒక గుర్తింపు తెచ్చుకోవాలని తెలియజేశారు.

## ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

**- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి కలెక్టర్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 23 :**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 217 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీ.డీ.రాజేందర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

## కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది  అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.

# దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం



టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ÷ూఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్-సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.




# సితారే జమీన్ పర్..ఓ మంచి సినిమా

## ఎక్స్ వేదికగా మహేశ్‌బాబు ప్రశంసలు

ఆమిర్ ఖాన్  ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'సితారే జమీన్ పర్' ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చి  ఈ అందరి హృదయాలను కదిలించేస్తోంది. ఇప్పటికే నెట్టింట ప్రశంసలు అందుకున్న ఈ సినిమాకు మహేశ్ బాబు కూడా ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. 'అద్భుతమైన సినిమా. ఆమిర్ ఖాన్ ఇతర క్లాసిక్ సినిమాల్లాగానే 'సితారే జమీన్ పర్' కూడా మిమ్మల్ని నవ్విస్తుంది, ఏడిపిస్తుంది, చప్పట్లు కొట్టేలా చేస్తుంది. 'సితారే జమీన్ పర్' చూశాక కచ్చితంగా చిరునవ్వుతో బయటకు వస్తారు' అంటూ చిత్రబృందాన్ని అభినందించారు. ఈనెల 20న ప్రేక్షకుల ముందుకువచ్చిన 'సితారే జమీన్ పర్' సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకూ అందరి మనసులను దోచుకుంటోంది. విడుదలకు ముందు ఏర్పాటుచేసిన ప్రత్యేక ప్రదర్శనల్లోనే పలువురు ప్రముఖులు దీనిపై ప్రశంసలు కురిపించారు. క్రికెట్ దిగ్గజం సచిన్ తెందుల్కర్, బాలీవుడ్ హీరో షారుక్‌ఖాన్, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి దీనిపై ప్రశంసలు కురిపించారు. ఈ సినిమా సమాజంలో మార్పు తీసుకురాగలదని అభిప్రాయం వ్యక్తంచేశారు. మానసిక దివ్యాంగులను ఎవరూ తక్కువ చేసి చూడకూడదనే సందేశాత్మక చిత్రమిదన్నారు. 'తారే జమీన్ పర్'కు సీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది (÷ూతిబిజీజీస। ళిజీప॥ని ÷ఔజీస). మానసికంగా సవాళ్లు ఎదుర్కొంటున్న వాళ్లకు ఓ కోచ్ బాస్కెట్ బాల్ క్రీడలో శిక్షణ ఇచ్చి, వాళ్లను మేటి ఆటగాళ్లుగా తీర్చిదిద్దే ఇతివృత్తంగా రూపొందింది. ఆమిర్‌ఖాన్ ఇందులో కోచ్‌గా కనిపించి సినీప్రియులను ఆకట్టుకుంటున్నారు.

# చిత్ర పరిశ్రమకు ధైర్యాన్ని ఇచ్చినశేఖర్ కమ్ముల



## సక్సెస్ మీట్‌లో చిరంజీవి ప్రశంసలు

'ప్రేక్షకుల్ని థియేటర్లకు రప్పించడం కష్టమైన ఈరోజుల్లో.. 'కుబేర' లాంటి కథా బలమున్న ఎమోషనల్ సినిమాతో చిత్ర పరిశ్రమకు గొప్ప ధైర్యాన్ని, భరోసాని అందించారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అని కథానాయకుడు చిరంజీవి అన్నారు. ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రధారులుగా శేఖర్ కమ్ముల తెరకెక్కించిన చిత్రమే 'కుబేర'. ఇటీవల విడుదలైన నేపథ్యంలో ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. దీనికి చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ చిత్రంలో నా మనసుకు హత్తుకున్న పాత్ర దేవానే. ఓ స్టార్ ఇమేజ్ ఉండి ఇలాంటి భిన్నమైన పాత్రలు చేయగల ఒకే ఒక్క నటుడు భారతీయ చిత్రసీమలో ధనుష్  మాత్రమే. శేఖర్ కేవలం తనని దృష్టిలో పెట్టుకునే ఈ కథ సిద్ధం చేసుకున్నాడేమో అనిపిస్తుంది. ఒకవేళ ఇలాంటి పాత్రను నన్ను చేయమన్నా నా వల్ల అయ్యేది కాదేమో. ఈ దేవా పాత్రను ధనుష్ అంత సహజంగా ఇంకెవ్వరూ చేయలేరు. ఈ సినిమాతో ఆయన కచ్చితంగా మరో జాతీయ అవార్డు అందుకుంటారని నమ్ముతున్నా. శేఖర్ కమ్ముల ఈ 25ఏళ్లలో తాను అనుకున్న కథలు, పాత్రలతో పది లోపే చిత్రాలే చేశారు. కానీ, వాటినే ఒక్కో ఆణిముత్యంగా చేసుకుంటూ ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ఈ సినిమాతో నాగార్జునకు ఓ కొత్త దారి తెరుచుకున్నట్లయింది. తనకి ఇక నుంచి ఇలాంటి వైవిధ్యభరితమైన పాత్రలు మరిన్ని వస్తాయి. నేను కూడా తన పంథాలోనే సమంగా ముందుకొచ్చేస్తానని నమ్ముతున్నా. ఈ సినిమాతో రష్మిక నేషనల్ క్రష్ నుంచి ఇంటర్నేషనల్ క్రష్‌గా మారిపోయింది. నటుడు ధనుష్ మాట్లాడుతూ.. 'ఇది నాకు ఆ మహాదేవుడు ఇచ్చిన సినిమా. యాక్షన్ చిత్రాలకు తప్ప ఇలాంటి సినిమాల కోసం ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదనే అపోహను ఈ 'కుబేర'తో పటాపంచలు చేశారు దర్శకుడు శేఖర్ కమ్ముల' అన్నారు. 'ఈ చిత్రానికి ప్రేక్షకులు తమ మదిలో గొప్ప స్థానమిచ్చారు. ఇలాంటి సినిమాలు మరిన్ని తీయడానికి నాకు కావాల్సినంత ధైర్యాన్నిచ్చారు' అన్నారు దర్శకుడు శేఖర్ కమ్ముల. 'ఇది పూర్తిగా శేఖర్ కమ్ముల సినిమా. ఇందులో నేను, ధనుష్, రష్మిక.. ప్రతి ఒక్కరం పాత్రలమే' అన్నారు హీరో నాగార్జున. ఈ కార్యక్రమంలో రష్మిక, సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వి నారంగ్, దేవిశ్రీ ప్రసాద్, తోట తరణి, నికేత్ బొమ్మి, చైతన్య పింగళి, భాస్కర భట్ల, నంద కిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# రెండోసారి..

కథానాయకుడు నాని ప్రస్తుతం 'ది ప్యారడైజ్' సినిమాతో సెట్స్‌పై బిజీగా గడుపుతున్నారు. దీని తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఓ సినిమా చేయాల్సి ఉంది. అయితే ఇప్పుడీ రెండూ ఇంకా పూర్తి కాకుండానే ఆయన మరో చిత్రానికి పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. 'హాయ్ నాన్న'తో తొలి అడుగులోనే ప్రేక్షకుల్ని మెప్పించిన దర్శకుడు శౌర్యువ్‌తో నాని మరోసారి చేతులు కలపనున్నారని సమాచారం. వీళ్లిద్దరి కాంబోలో రూపొందనున్న ఈ కొత్త సినిమా పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్‌లో బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ కథతో రూపొందనున్నట్లు తెలిసింది . సుజిత్ సినిమా పూర్తికాగానే ఈ ప్రాజెక్ట్ కార్యరూపంలోకి రానున్నట్లు తెలుస్తోంది. నిర్మాణ సంస్థతో పాటు ఇతర అంశాలపై త్వరలో స్పష్టత రానుంది.